




ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
12 నవంబర్ 2025
సంపుటి 85
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..

### - అందరికీ కృతజ్ఞతలు తెలిపిన కేటీఆర్

- మాగంటి సునీత గెలుపు కోసం కృషి చేశారంటూ కార్యకర్తలకు ప్రశంస
- నెల రోజులుగా శక్తివంచన లేకుండా పనిచేశారన్న కేటీఆర్
- అధికార పార్టీ ఎన్ని దౌర్జన్యాలకు పాల్పడినా ఓటు వేసిన వారికి ధన్యవాదాలు తెలిపిన కేటీఆర్



తరంగాలు, డెస్క్, నవంబర్ 11 :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలింగ్ ముగిసిన అనంతరం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు.

"గత నెల రోజులుగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు. అధికార పార్టీ ఎన్ని దౌర్జన్యాలకు పాల్పడినా, భయభ్రాంతులకు గురిచేసినా బయటకు వచ్చి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 58 మంది బరిలో నిలిచారు. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. ప్రధానంగా వీరి ముగ్గురి మధ్య పోటీ నెలకొంది. ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాలు కూడా వెలువడ్డాయి.

# అందెశ్రీ కి పద్మశ్రీ

### - ప్రధాని మోడీ కి సీఎం రేవంత్ విజ్ఞప్తి





- అధికారిక లాంఛనాలతో అందెశ్రీ అంతిమ యాత్ర
- అందెశ్రీ పాడె మోసిన సీఎం రేవంత్
- అందెశ్రీ జీతం జయ జయహే తెలంగాణ.. పాఠ్య పుస్తకాల్లోకి..
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం
- సీఎం రేవంత్ రెడ్డి

తరంగాలు, డెస్క్, నవంబర్ 11 : ప్రముఖ కవి, రచయిత, ఉద్యమ గొంతుక, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ గారి పార్థివ దేహాన్ని సందర్శించి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఎంతోకాలంగా అత్యంత సన్నిహితంగా మెలిగిన అందెశ్రీ ఆకస్మిక మరణంతో భారమైన హృదయంతో సీఎం రేవంత్ వారి అంతిమయాత్రలో పాల్గొని అశ్రునివాళి అర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్న సీఎం అందెశ్రీ పాడె మోశారు. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, సాహితీప్రియులు అక్షరయోధుడికి కడసారి వీడ్కోలు పలికారు. మొదట లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ ఎన్ఎఫ్‌సీ నగర్ వరకు అంతిమ యాత్ర సాగింది. అందెశ్రీ సతీమణి మల్లుబాయి, కుమార్తెలు వాక్కులమ్మ, వెన్నెల, వేకువ, కుమారుడు దత్తు సంప్రదాయ పద్ధతిలో కర్మకాండలను నిర్వహించగా, అధికారిక లాంఛనాలతో అందెశ్రీ అంత్యక్రియలు పూర్తయ్యాయి. సీఎం రేవంత్ అందెశ్రీ అంతిమయాత్ర కార్యక్రమాన్ని దగ్గరుండి పరిశీలించారు. సాహిత్య సమరయోధుడి అంతిమయాత్రలో సీఎం రేవంత్ తో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, కేశవరావు, పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్...

2

## వేములవాడ రాజన్న ఆలయం మూసివేత..

- ఎల్ఈడీ స్క్రీన్లకే మొక్కులు..
- అభివృద్ధి పనుల కారణంగా ఇనుప రేకులతో అడ్డు ఏర్పాటు
- కార్తిక మాసంలో దర్శనం లేక భక్తుల తీవ్ర నిరాశ
- ముందస్తు సమాచారం ఇవ్వలేదని అధికారులపై ఆగ్రహం



తరంగాలు, డెస్క్, నవంబర్ 11 : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు నిరాశ ఎదురైంది. కార్తిక మాసం కావడంతో స్వామి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులకు అధికారులు...

5

## 14న చూసుకుందాం..

### - జూబ్లీహిల్స్‌లో పోలీసుల తీరుపై మాగంటి సునీత ఫైర్

- పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న సునీత
- తనను అడ్డుకోవడానికి మీరెవరంటూ పోలీసుల పై సునీత ఆగ్రహం
- 14వ తేదీ తర్వాత చూసుకుందామని పోలీసులకు హెచ్చరిక



వివరాలు 4 లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై వందల కోట్ల బెట్టింగ్...!

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హెూరాహెూరీ
- ఫలితాలపై భారీ స్థాయిలో బెట్టింగులు
- బీహార్ ఎన్నికల ఫలితాలపై కూడా బెట్టింగులు

తరంగాలు, డెస్క్, నవంబర్ 11 :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తుండటం, అత్యధికంగా సెటిలర్ ఓటర్లు ఉన్న నియోజకవర్గం కావడంతో ఈ ఉప ఎన్నికకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య హెూరాహెూరీ పోరు కనిపించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై భారీ స్థాయిలో బెట్టింగ్‌లు జరిగినట్లు సమాచారం. దాదాపు 500 కోట్ల రూపాయల వరకు బెట్టింగ్‌లు జరిగాయని తెలుస్తోంది. గెలుపుతో పాటు మెజార్టీపై కూడా బెట్టింగ్‌లు వేసినట్లు చెబుతున్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలపై కూడా పెద్ద ఎత్తున బెట్టింగ్ కాశారని సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. హెూరాహెూరీగా ప్రచారం నిర్వహించాయి. ఆయా పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రచారం చేశారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందే అవకాశాలు ఉన్నాయని ఎగ్జిట్ పోల్ సర్వేలు తెలుపుతున్నాయి.

## భారతీయులకు రష్యా బంపరాఫర్.. 70 వేల మందికి ఉద్యోగాలు



- భారత్, రష్యా మధ్య కీలక వలస ఒప్పందం
- పుతిన్ భారత పర్యటనలో ఒప్పందంపై సంతకాలు
- రష్యాలో భారతీయులకు వేలాది ఉద్యోగావకాశాలు
- ఈ ఏడాది చివరి నాటికి 70,000 మందికి ఉద్యోగాలు
- మోసాలను అరికట్టి, కార్మికుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

▸ 4


## వాళ్లు డాక్టర్లు కాదు.. టెర్రరిస్టులు - రాజా సింగ్

- ఢిల్లీ పేలుడు ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే రాజా సింగ్
- వీడియో ప్రకటన విడుదల చేసిన గోషామహల్ ఎమ్మెల్యే
- పేర్లు చూసి డాక్టర్లు అనుకోవద్దు, వారంతా ఉగ్రవాదులేనని ఆరోపణ
- వారు 'జన్నత్ మిషన్' సిబ్బంది అంటూ సంచలన వ్యాఖ్యలు
- ఎంత చదువుకున్నా వారి మనసుల్లో మత విషం నిండిపోయిందని విమర్శ



▸ 2

# అందెశ్రీ కి పద్మశ్రీ ఇవ్వాలి




మొదటిపేజీ తరువాయి.. ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

**జయ జయహే గీతం పాఠ్యపుస్తకాల్లో ..**
చివరి శ్వాస వరకు జీవితం సర్వస్వాన్ని ధారపోసి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గొప్ప పాత్రను పోషించిన ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ..' గీతాన్ని పాఠ్య పుస్తకాల్లో ప్రథమ అంశంగా చేర్చుతామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాబోయే మంత్రిమండలి సమావేశంలో మంత్రుల సహకారంతో ఈ అంశంపై నిర్ణయం తీసుకోవడంతో పాటు తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ పేరును శాశ్వతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**అందెశ్రీ కి పద్మశ్రీ..**
తెలంగాణ సమాజం కోసం జీవితాన్ని త్యాగం చేసిన అందెశ్రీ కి పద్మశ్రీ అవార్డును అందించి గౌరవించుకోవలసిన అవసరం ఉందని సీఎం రేవంత్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి విజ్ఞప్తి చేశారు. అందెశ్రీ కి పద్మశ్రీ ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వం సూచిస్తుందని, ఈ విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా చొరవ తీసుకోవాలని కోరారు.

"చివరి శ్వాస వరకు తన సర్వం ధారపోసి తెలంగాణ రాష్ట్ర సాధనలో గొప్ప పాత్ర పోషించిన అందెశ్రీ ని కోల్పోవడం వ్యక్తిగతంగా నాకు, నా కుటుంబానికి తీరని లోటు. నాకే కాదు యావత్ తెలంగాణ సమాజానికి ఎంతో బాధాకరం. తెలంగాణ విషయంలో వారితో చర్చించిన అనేక విషయాలు నాకు గొప్ప స్ఫూర్తినిచ్చాయి. రాష్ట్ర సాధనలో కోట్లాది మందిని ఏకం చేసి, తెలంగాణ ఉద్యమ బాటను నడిపించిన అందెశ్రీ తో మాట్లాడుతున్నప్పుడు, చదువుకోవడానికి పట్నం వచ్చిన తమ్ముడిని ఊర్లో వ్యవసాయం చేసే అన్న చూడటానికి వచ్చినప్పుడు కలిగే అనుభూతి కలుగుతుంది. పరిపాలనలో పేదలకు ప్రయోజనం చేకూర్చాలన్న ఆలోచన వచ్చినప్పుడు గద్దరన్నతో పాటు అందెశ్రీ సమానమైన స్ఫూర్తిని కలిగించారు. వారు రాసిన జయ జయహే.. గీతం కోట్లాది ప్రజలకు స్ఫూర్తినిచ్చింది. తెలంగాణ ఏర్పడిన 10 సంవత్సరాల తర్వాత రాష్ట్ర గీతంగా కోట్లాది మంది ప్రజలకు స్ఫూర్తిని నింపుతోంది. అందెశ్రీ ప్రతి మాట, ప్రతి పాట ప్రజా జీవితం నుంచి వచ్చిందే. ప్రతి పాట ఉద్యమ స్ఫూర్తిని నింపింది. జీవితాంతం నిస్వార్థంగా తన రక్తాన్ని చెమటగా మార్చి, తన గళాన్ని తెలంగాణకు అంకితం చేశారు. అలాంటి అందెశ్రీ కుటుంబం ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో నాకు తెలుసు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం. అందెశ్రీ ని ఖననం చేసిన ప్రాంతాన్ని స్మృతివనంగా తీర్చిదిద్దుతాం. తెలంగాణ ఉన్నంత కాలం అందెశ్రీ పాత్రను శాశ్వతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం. వారు చేసిన రచనలకు సంబంధించిన పుస్తకం నిప్పులవాగు పుస్తకం ఒక స్ఫూర్తి. ఒక ప్రజ్వలనం. భవిష్యత్ తరాలకు ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్ లా తెలంగాణ యువతకు, ఉద్యమ కారులకు, సమస్యలపై పోరాటం చేసే వారికి దిక్సూచిలా పనిచేస్తుంది. తెలంగాణ సమాజానికి వారి రచనలు అందించే విధంగా నిప్పులవాగు పుస్తకాన్ని 20 వేల ప్రతులను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ లైబ్రరీల్లో ఉంచడానికి చర్యలు తీసుకుంటాం. ఇవే కాకుండా అందెశ్రీ ని అభిమానించే వారందరి సూచనలు తీసుకుని వారి పేరు శాశ్వతంగా, పదిలంగా ఉండటానికి ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటుంది. అందెశ్రీ ఏనాడూ ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితులు, కుటుంబ పరిస్థితుల గురించి ఆలోచన చేయలేదు. సమాజమే తన కుటుంబంగా భావించిన గొప్ప మానవతా వాది. అందెశ్రీ పట్ల అభిమానం చూపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు" అని ముఖ్యమంత్రి అన్నారు.

## నేలకొరిగిన సాహితీ శిఖరం



మాయమవుతున్నాడమ్మాజి
మనీషన్నవాడు అంటూ
నేటి సమాజ దుస్థితి తెలిపిన
నవోదయుడుజి
మనిషి బతుకు చుట్టూ ఉన్న చీకటిని
తన గొంతునుంచి ఆశువుగా వల్లె వేసి
పాట రూపంలో పాడిన చైతన్య కారుడు

తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించి పాడిన
తెలంగాణా ఉద్యమ సూర్యుడు
తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకమై
వెలుగు రేఖలను నింపిన ఉదయతేజుడు

తన గెయాలతో జన హృదయాలలో
చిరస్థాయిగా నిలిచి పోయిన పాటసారి
చదువు కుంటెనే కవిత్వం కాదు
చదువుకు కవిత్వానికి సంబంధము లేదు
అని తెలిపిన బాటసారి
మా అందె ఎల్లయ్య
మా అందరి గుండెల్లో నీవయ్య

ఆ మహానుభావుని ఆత్మ శాంతించాలని
అక్షర అశ్రునయనాలతో నివాళి



మంజుల పత్తిపాటి
మాజీ డైరెక్టర్
ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

### - ఆరుగురు మావోయిస్టుల మృతి

- ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు
- బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఘటన
- భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం
- మావోయిస్టుల ఉనికి తగ్గిపోయిందన్న బస్తర్ రేంజ్ ఐజీ
- తప్పించుకున్న మావోల కోసం అడవులను జల్లెడ పడుతున్న బలగాలు



తరంగాలు, డెస్క్, నవంబర్ 11 : ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఆపరేషన్ మావోయిస్టుల కార్యకలాపాలను అణచివేయడంలో కీలక ముందడుగు అని పోలీసు అధికారులు వెల్లడించారు. పక్కా నిఘా సమాచారంతో ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. బీజాపూర్, దంతెవాడ జిల్లాల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) బృందాలు సంయుక్తంగా అడవుల్లోకి వెళ్లాయి. ఉదయం 10 గంటల సమయంలో భద్రతా బలగాలను గమనించిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించగా, బలగాలు దీటుగా ఎదురుకాల్పులు జరిపాయి. సాయంత్రం వరకు కాల్పులు అడపాదడపా కొనసాగాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు. ఘటనా స్థలం నుంచి ఇన్సాస్ రైఫిల్స్, స్టెన్ గన్స్, .303 రైఫిల్స్‌తో పాటు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. మావోయిస్టుల యూనిఫాంలు, కమ్యూనికేషన్ పరికరాలు, విప్లవ సాహిత్యం పుస్తకాలు కూడా లభించాయని తెలిపారు. ఈ ఆపరేషన్‌పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్పందించారు. "ప్రస్తుతం మావోయిస్టు సంస్థ నాయకత్వం, దిశానిర్దేశం లేకుండా నైతికంగా దెబ్బతింది. కేవలం అబూజ్‌మఢ్ అడవుల్లోని కొన్ని ప్రాంతాలకే వారి ఉనికి పరిమితమైంది. నిఘా ఆధారిత ఆపరేషన్ల విజయానికి ఇది నిదర్శనం" అని ఆయన వ్యాఖ్యానించారు. తప్పించుకున్న మావోయిస్టులు పొరుగు జిల్లాల్లోకి ప్రవేశించకుండా అదనపు బలగాలను మోహరించి, అడవులను జల్లెడ పడుతున్నామని ఆయన తెలిపారు.

## 14న చూసుకుందాం..

### - జూబ్లీహిల్స్‌లో పోలీసుల తీరుపై మాగంటి సునీత ఫైర్

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, నవంబర్ 11 :
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు అధికార కాంగ్రెస్ పార్టీకి కొమ్ముకాస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బోరబండలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్లిన తనను పోలీసులు అడ్డుకున్నారని సునీత ఆరోపించారు. "ఎమ్మెల్యే అభ్యర్థి అయితే ఏంటి?" అంటూ తనను బలవంతంగా వెనక్కి పంపారని, ఇది పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.

నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, గూండాలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని సునీత విమర్శించారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ నేతలు రౌడీయిజం చేస్తున్నారని అన్నారు. బోరబండలో ఓ రౌడీ షీటర్ ప్రజలను బెదిరిస్తున్నా పోలీసులు అతనికి సహకరిస్తున్నారని ఫైర్ అయ్యారు. తమకు ఓటు వేయకపోతే ఉద్యోగాలు తీసేస్తామని ఆశా వర్కర్లను బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

మరోవైపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల కోడ్ ఉల్లంఘించి భారీ కాన్వాయ్‌తో సిద్దార్థ నగర్‌లోని బూత్-120 వద్ద పర్యటించారని, దీనిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆమె నిలదీశారు. నిబంధనల ప్రకారం అందరూ పనిచేయాలని సూచించారు. "13వ తేదీ వరకు ఎంత ఇబ్బంది పెడతారో పెట్టండి. 14వ తేదీ తర్వాత చూసుకుందాం" అని పోలీసులకు ఆమె గట్టిగా హెచ్చరించారు. ఈ పరిణామాలతో జూబ్లీహిల్స్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## వాళ్లు డాక్టర్లు కాదు.. టెర్రరిస్టులు - రాజా సింగ్

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, నవంబర్ 11 : ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటనపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ తీవ్రంగా స్పందించారు. నిందితులుగా భావిస్తున్న కొందరి పేర్లను ప్రస్తావిస్తూ, వారు డాక్టర్లు కాదని, దేశంలో విధ్వంసం సృష్టించేందుకు సిద్ధమైన ఉగ్రవాదులని సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఆ వీడియోలో రాజా సింగ్ మాట్లాడుతూ.. "డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ ఆదిల్ అహ్మద్, డాక్టర్ షాహీన్, డాక్టర్ మొహియుద్దీన్ సయీద్, డాక్టర్ మొహమ్మద్ ఉమర్.. ఈ పేర్లు వింటే వీరంతా ఏదో వైద్య బృందం అని మీరు అనుకోవచ్చు. కానీ వీరు రోగుల ప్రాణాలను కాపాడే వైద్యులు కాదు. వీరంతా దురాశతో ఏర్పడిన, 72 మంది 'జన్నత్ మిషన్' సిబ్బంది. అంటే, వారందరూ ఉగ్రవాదులు" అని ఆరోపించారు. భారత్‌లో డిగ్రీలు సంపాదించి, లక్షల రూపాయలు ఖర్చు చేసి చదువుకున్నప్పటికీ, వారి మనసుల్లో మత విషం నిండిపోయిందని రాజా సింగ్ విమర్శించారు. "అంతిమంగా డాక్టర్ కాకుండా ఉగ్రవాదిగా మారడానికే అయితే, ఈ చదువుల నాటకం ఎందుకు? హిందువులను మోసం చేయడానికే ఇదంతా. ఈ దేశద్రోహులకు ఇళ్లు, రేషన్, ఆయుష్మాన్ కార్డులు వంటి లక్షల విలువైన సౌకర్యాలు కల్పించినా ప్రయోజనం లేదు" అని అన్నారు. చివరికి ఈ జిహాదీలు మదర్సాల్లో వారికి శిక్షణ ఇచ్చిన పనులనే చేస్తారని, వారి అసలు స్వరూపం అదేనని రాజా సింగ్ తన వీడియోలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## భారతీయులకు రష్యా బంపరాఫర్.. 70 వేల మందికి ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు, డెస్క్, నవంబర్ 11 : వేగంగా అభివృద్ధి చెందుతున్న రష్యా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం కలిగిన నిపుణుల కొరత తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో నిర్మాణ, టెక్స్‌టైల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాల్లో ఖాళీలను భర్తీ చేయడానికి భారత మానవ వనరులను ఆహ్వానిస్తోంది. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే ఇప్పటికే రష్యాలో పనిచేస్తున్న భారతీయుల ప్రయోజనాలకు భద్రత లభిస్తుంది. ఈ ఏడాది చివరి నాటికి రష్యా కార్మిక మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో 70,000 మందికి పైగా భారతీయులు అధికారికంగా ఉద్యోగాల్లో చేరే అవకాశం ఉందని అంచనా.

మాస్కో కేంద్రంగా పనిచేస్తున్న ఇండియన్ బిజినెస్ అలయన్స్ ఈ ఒప్పందాన్ని స్వాగతించింది. ఇది ఇరు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఐబీఏ అధ్యక్షుడు సమ్మీ మనోజ్ కొత్వానీ అన్నారు. ప్రపంచంలోనే అత్యంత నైపుణ్యం, చైతన్యం గల వర్క్‌ఫోర్స్ భారత్‌లో ఉంది. అదే సమయంలో రష్యా పారిశ్రామికంగా కీలక దశలో ఉంది. ఈ ఒప్పందం ఇరు దేశాలకూ ప్రయోజనకరం. రష్యా అవసరాలు తీరడంతో పాటు, భారత నిపుణులకు గౌరవప్రదమైన, సురక్షితమైన ఉపాధి లభిస్తుంది" అని ఆయన వివరించారు.

# నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులు గా ఎదగాలి

### - ఎంఈఓ యాదగిరి, సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కిరణ్

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్.11, తరంగాలు : కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, పాఠశాలలో, ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో,నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు జరుగుతున్నాయి ముఖ్య అతిథి స్థానిక ఎంఈఓ యాదగిరి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి కిరణ్ క్రీడలు ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటలతో పాటు విద్యలో కూడా ముందుంటూ అనేక మార్పులు సంపాదించి ఉన్నత స్థానంలో ఉంటూ గురువులకు మీ తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకొస్తారని కొనియాడారు,అనంతరం ఎంఈఓ, ఎస్సై ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు, ఎంఈఓ మధ్యాహ్న భోజనం బాలికల హాస్టల్ సందర్శించి తగు సూచనలు ఇచ్చారు బాలికల హాస్టల్ లో తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి మెనోచార్టు అందరికీ కనిపించేలా పెట్టాలి





అని హాస్టల్ టేక్కేర్ మాకు తెలియపరిచారు.

# రేపు నర్సంపేటలో బిసి జెఏసి ధర్మ పోరాట దీక్ష

### - సమస్త బీసీ శ్రేణులకు బిసి జేఏసి పిలుపునిచ్చిన బిసి జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట, నవంబర్ 11,తరంగాలు : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో రాష్ట్ర బిసి జెఏసి ఆధ్వర్యంలో రేపు (ఈనెల 13వ తేదీన) ఏమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రహరీ గోడ ముందు ధర్మ పోరాట దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మరియు బిసి జెఏసి జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అష్టాంగ ఆందోళనల కార్యక్రమాలలో భాగంగా ఈనెల 13 వ తేదీ గురువారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా బిసిల ధర్మ పోరాట దీక్షలు చేపట్టాలని బిసి జేఏసి నిర్ణయించడం జరిగిందని అన్నారు. కావున 13వ తేదీన నియోజకవర్గంలోని అన్ని అఖిల పక్ష రాజకీయ పార్టీలతో పాటు బీసీ జేఏసీ నేతలకు, బీసీ సంఘాలకు, కుల సంఘాలకు, విద్యార్థి, యువజన, మహిళ, ఉద్యోగ సంఘాలకు ధర్మ పోరాట దీక్ష లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు, జెఏసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, బీసీ నాయకులు మేరుగు శంకర్ లింగం గుండు బాబ్జీ కొలిపాక సుధాకర్, శీరంశెట్టి రాజేందర్ పెరక మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అబుల్ కలాం సేవలు మరువలేనివి

### - వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 11,తరంగాలు విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేమని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట లోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల, కళశాల ప్రదానోపాధ్యాయులు వడుకుల రాజు అధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టల్ సంధ్యారాణి, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ , తహసీల్దార్ విజయసాగర్,జిల్లా సివిల్ సప్లయ్ ఆఫీసర్ పాల్గొని మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్బంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సైన్స్ గ్రూప్స్ తో సమానంగా ఆర్ట్స్ గ్రూప్స్ లో కూడా మంచి భవిష్యత్తు ) ఉద్యోగ అవకాశాలుంటాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం జిల్లా ఉత్తమ నర్సింగ్ ఆఫీసర్ శ్రీ విద్య ను సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా డా. కె. సరిత, యం.డి ఆకర్ పాషా, వి. సుచిత్ర మేరీ, ఎస్.ఉపేందర్, బి. శోభరాణి, యం.డి. గాస్ ఆజామ్, యమ్ చక్రు, లైబ్రేరియన్ జి. చక్రపాణి మరియు నాన్ టీచింగ్ సిబ్బంది యం.డీ రజాక్ యం.డి అస్లాం, యం.డి అన్వర్ పాషా, రేణుక సనీమ్ లను సన్మానించారు. ఈ ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందిని పాఠశాల ప్రదానోపాధ్యాయులు వసుకుల రాజు అభినందించారు. ఈ కార్య క్రమంలో ఉ









పాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జల వనరుల గణనలో పారదర్శకతను పాటించాలి

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి,11 నవంబర్, తరంగాలు : ప్రతి మండల స్థాయిలో ఉన్న అధికారులతో సమన్వయం చేసుకుంటూ జల వనరుల గణనలో ఖచ్చితత్వం మరియు పారదర్శకతను పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 7వ చిన్ననీటి వనరుల, జలాశయాల గణన కార్యక్రమాలను జిల్లా స్థాయి సమన్వయ కమిటి సభ్యులు సమ–ర్థవంతంగా, నిర్వహించాల్సిన విధుల గురించి కలెక్టర్ వివరించారు. ఈ జిల్లా స్థాయి సమన్వయ కమిటిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, జిల్లా రెవిన్యూ అధికారి, డి.ఆర్.డి.ఓ జిల్లా ఇరిగేషన్ అధికారి, యస్.ఈ.ఎలక్ట్రిసిటీ (ఎంపీడీసీల్), జిల్లా భూగర్భ జలశాఖ అధికారి , ఏఈ, టి.యస్.ఐ.డి.సి, డి.టి.డి.ఓ కమిటి సభ్యులుగా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మెంబెర్ కన్వీనర్ గా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, గణనలో ఉపయోగించే డేటా, పద్ధతులు, భౌగోళిక సమాచారం (GIS) ఆధారిత డేటా సేకరణ విధానం వంటి అంశాలను



వివరించారు. జలాశయాల గణనలో పాల్గొనే సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని, అలాగే ప్రతి దశలో పర్యవేక్షణ జరగాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ చంద్రకళ, ఎన్పిడిసిల్ ఎస్సి గౌతమ్ రెడ్డి, డిటీడీఓ సౌజన్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో వ్యవసాయం చట్టాలపై అవగాహన సదస్సు

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్. 11,తరంగాలు : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో మంగళవారం గుమ్ముడూరులోని రైతువేదిక మరియు అందులో గల అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లో జరిగిన అవగహన సదస్సులో పాల్గొన్న ఏడిఏ శ్రీనివాస్ రావు రైతులకు, గ్రామస్తులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా వారు రైతులకు, విత్తన చట్టాలు, నకిలీ విత్తనాలు, కొనుగోలు కేంద్రాల వద్ద తమ హక్కులు, సమస్యలను ఏవిదంగా పరిష్కరించుకోవాలో వారికి వివరించారు. ఇదే సదస్సులో పాల్గొన్న అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సెల్ వూడుగుల రాజ్ కృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని రెండు రైతువేదికల్లో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ పనిచేస్తున్నాయని, రైతులకు ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా పార లీగల్ వాలంటీర్ అందుబాటులో ఉంటారన్నారు. అదేవిధంగా వ్యవసాయ చట్టాలతో పాటు నిత్యజీవితంలో అవసరమయ్యే చట్టాలపై కూడా అవగాహన కల్పించుకుని అవసరమైనప్పుడు వాటిని వినియోగించుకోవాలన్నారు. మహబూబాబాద్ కోర్టులో ఈనెల 15వ తేదీన స్పెషల్ లోక్ అదాలత్ జరగనుందని ఈ సమావేశానికి విచ్చేసిన టువంటి రైతులలో ఎవరికైనా రాజీపడదగిన కేసులు ఉంటే రాజీ చేసుకోవచ్చు అని ఈ సందర్భంగా వారు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏవో తిరుపతి రెడ్డి, ఏఈఓ లు రెడ్యా, సాయి ప్రకాష్, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ పారా లీగల్ వాలంటీర్, బొడ్డుపల్లి పాపయ్య మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.



# మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ ప్రతినిధి, నవంబర్ 11, తరంగాలు: మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని ఆయన ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సతీష్ శారద అన్నారు. జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మైనారిటి వెల్ఫేర్ డే మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. వారి జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో డిఆర్డిఏ ఇన్చార్జి పి డి రామ్ రెడ్డి తో పాటు వివిధ జిల్లా అధికారులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తన అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, భారత దేశ మొదటి విద్యా శాఖా మంత్రిగా పని చేశారు. వారు మక్కా లో జన్మించారని వారి జన్మస్థలం మక్కా లో జన్మించడం లోనే వారు మహోన్నతమైన వ్యక్తి గా కీర్తింపబడ్డారని ఈ సందర్భంగా వారిని కొనియాడారు.ఆయన చేసిన సేవలకు భారత రత్న అవార్డును గ్రహీతగా పేరుగాంచి ఉందని, అతని సేవలను గుర్తించి భారతదేశ చరిత్రలో తన జ్ఞానం, కార్యాచరణ, విశ్వాసం, సంకల్పం మరియు త్యాగంతో ఒక ప్రకాశవంతమైన అధ్యాయాన్ని లిఖించిన వ్యక్తి గురించి మీ ముందు చర్చించడం నాకు గౌరవంగా ఉందని తెలియ చేసారు. ఆయన విద్యను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవడానికి కృషి చేశారు. ఆయన నాయకత్వంలోనే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజీసీ) మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీస్) వంటి ప్రముఖ విద్యాసంస్థలు స్థాపించబడ్డాయని తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ వారు భారత దేశ అభివృద్ధికి వెలలేని సేవ చేశారని వారి సేవలను మనం ఇప్పుడు అనుభవిస్తున్నామని విద్యకు ప్రాముఖ్యత ఇచ్చి 17 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు నిర్బంధ విద్య చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో రామిరెడ్డి మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కులమతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా తన ఆలోచనలను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లి విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండేలా సంస్కరణ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు





.ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి గ్రామాల నా అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన సంస్కరణలు మనం ఈరోజు అనుభవిస్తున్నామని ఒకప్పుడు పలక బలపం పట్టి చదివిన ప్రతి విద్యార్థిని విద్యవంతులుగా చూడగలిగా కానీ ప్రస్తుతం టెక్నాలజీ డెవలప్మెంట్ డిజిటల్ డాష్ బోర్డుపై విద్యాభ్యాసన చేయుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఒ నీరజ, డిబిసిడిఓ పుష్పలత, జెడి హార్టికల్చర్ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, మరియు సంబంధిత జిల్లా అధికారులు కలెక్టర్ వి ఉద సెక్షన్స్ అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక దందాకు అడ్డుకట్ట పడేనా..?

- పట్టించుకోని సంబంధిత అధికారులు..
- రెచ్చిపోతున్న అక్రమ రవాణాదారులు.
- ఇబ్బంది పడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.
- మమూళ్ల మత్తు ఎప్పుడు వీడేనో..
- గగ్గోలు పెడుతున్న వాహనదారులు.
- పట్టింపు లేకపోవడంపై పలు అనుమానాలు





పాలేరు ఆర్సీ, 11 నవంబర్ (తరంగాలు) : కూసుమంచి మండలంలోని జక్కేపల్లి యేటినుంచి అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక దందాపై అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో మండలవ్యాప్తంగా చర్చ-నీయాంశంగా మారింది. వందల ట్రాక్టర్ల ఇసుక ప్రతినిత్యం అడ్డదారులలో రవాణా జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడా..? అని ప్రశ్నిస్తున్నారు. పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఎందుకు అటువైపు కన్నెత్తి కూడా చూడడంలేదని చర్చ. ట్రాక్టర్ యజమానులు ముందే అధికారులను ప్రసన్నం చేసుకున్నారా...? లేక మరేదయినా లోపాయికారి ఒప్పందం కుదిరిందా..? అనే దానిపై మీమాంస నెలకొంది.

**మామూళ్ల మత్తు వీడేనా..??**

పాలేరు యేటినుంచి వేల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుక అక్రమంగా రవాణా జరుగున్నదానిని బట్టి చూస్తే సంబంధిత అధికారులు, అక్రమ రవాణాదారులతో కుమ్మక్కైనట్లే అనుమానాలు కలుగుతున్నాయి. కూసుమంచి ప్రధాన రహదారినుంచి ప్రతిరోజు పదుల సంఖ్యలో ఇసుక తరలిస్తుంటే సంబంధిత రెవెన్యూ, పోలీస్ అధికారులు ట్రాక్టర్లను ఆపి అనుమతులు పరిశీలించిన పాపాన పోవడంలేదంటే అతిశయోక్తికాదు. ఇసుక రవాణా అనేది ప్రభుత్వ నిబంధనల మేరకే జరగాలని చెబుతుంటే..ప్రభుత్వ అధికారులై ఉండి ఒక ఇసుక ట్రాక్టర్ ను ఆపి అనుమతి పత్రాలు, సంబంధిత వివరాలు అడగడానికి మీనమేషాలు ఎందుకు లెక్కిస్తున్నారో...మిలియన్ డాలర్ల ప్రశ్న..

**ఇందిరమ్మ లబ్ధిదారుల ఇబ్బందులు..**

అధికారుల అలసత్వమే అదనుగా భావించిన ముఠా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను నిట్టనిలువున దోపిడీ చేస్తుంది. ప్రభుత్వం శాండ్ బజార్ అని ఇసుక విక్రయ కేంద్రం ప్రారంభించినా...అది ఆరంబ శూరత్వం కావడంతో దళారులనుంచి ఇసుక దిగుమతి చేసుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రతిరోజు ముప్పై,నలభై మంది లబ్ధిదారులు వివిధ గ్రామాలనుంచి మండలకేంద్రానికి వచ్చి ఇసుక ఎప్పుడు వస్తుందిని అడిగి విసుగెత్తుతున్నారు. వారి అవసరాన్ని ఆసరాగా చేసుకున్న దందా ముఠా అందినకాడికి దోచుకుంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ దందాకు చెక్ పెట్టాలని కోరుతున్నారు.

# మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు





మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 11, తరంగాలు : భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలు అధికారికంగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన "జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, జడ్పీ సీఈఓ పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, వడ్డెబోయిన శ్రీనివాస్, ఏడి మురళి, మందుల శ్రీరాములు, మైనారిటీ శాఖ నజీర్ హైమద్ ఖాన్, రంజిత్, గోపి, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అందెశ్రీ కి ఘన నివాళులు

పర్వతగిరి,తరంగాలు (నవంబర్ 11):
మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అంటూ తెలంగాణ భాష యాసతో తెలంగాణ ప్రజల గొంతుక అయిన కవి, రచయిత అందెశ్రీ కి స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి అంబేద్కర్ సెంటర్ వద్ద అందెశ్రీ చిత్రపటానికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ.. అందెశ్రీ హఠాన్మరణం సాహితీ లోకానికి తీరని లోటని,మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన రచించిన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" తెలంగాణ ప్రజల హృదయాలకు చేరువై, తెలంగాణ ఉద్యమాన్ని తీవ్రతరం చేసిందని,ఆయన జీవితం ఆదర్శప్రాయమని, సాహితీ లోకానికి ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్,అధికార ప్రతినిది గారె జయరాజ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్, బరిగెల వెంకన్న, స్వేరో సీనియర్ నాయకులు జంగిలి యాకయ్య, జంగిలి భాస్కర్, బానోతు రమేష్, పర్వతగిరి మండల నాయకులు జైపాల్, వినోద్ కుమార్,వెంకన్న,జానీ, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో...**

పర్వతగిరి మండల కమిటీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ కవి అందెశ్రీ మరణానికి అంబేద్కర్ సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి జిల్లా ధర్మయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందెశ్రీ జీవితాన్ని, ఆయన కష్టాలను, చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ





కార్యక్రమంలో కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగిలి బాబు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రవీందర్,బిజెపి ఎస్సీ సెల్ వర్ధన్నపేట అధ్యక్షుడు బొట్ల మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైదులు,మాదిగ ఐక్య సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొట్ల భాస్కర్, ఆర్.ఎస్.పి జిల్లా నాయకులు వల్లందాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్య నాయక్ తండా గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్షులుగా దారావత్ రమేష్ నాయక్





ఖానాపురం, నవంబర్ 11, తరంగాలు: ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్,బాధవత్ బాలకిషన్,జాటోత్ సదర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో గోల్య నాయక్ తండా గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా దారావత్ రమేష్ నాయక్,ఉప అధ్యక్షులు భూక్యా రాజు నాయక్,కో కన్వినర్ భూక్యా సురేందర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండా గౌరవ అధ్యక్షులు దారావత్ వెంకన్న నాయక్,భూక్యా సురేందర్ నాయక్,ధరావత్ రాజేష్ నాయక్, ధరావత్ ప్రశాంత్ నాయక్,భానోత్ ప్రేమ్ చంద్ నాయక్,బానోత్ నాగ రాజు నాయక్,బానోత్ బద్రు నాయక్,వీరన్న నాయక్ రాజు నాయక్,ధరావత్ రవి నాయక్,జస్వంత్ నాయక్,ఆకాష్ నాయక్, శ్రీనాథ్ నాయక్,ధరావత్ నాగేష్ నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

# పర్శ నాయక్ తండా గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్షులుగా లకావత్ రవి నాయక్





ఖానాపురం,నవంబర్ 11, తరంగాలు: ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్,బాధవత్ బాలకిషన్,జాటోత్ సదర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పర్శ నాయక్ తండా గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా లకావత్ రవి నాయక్,ఉప అధ్యక్షులు కొర్ర రాజు నాయక్, కో కన్వినర్ గుగులోతు రాజా ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుగులోతు వీరన్న నాయక్,ధరావత్ సాయి నాయక్, గుగులోతు రాజు నాయక్,బానోత్ బాలు నాయక్,ధరావత్ పవన్ నాయక్,కొర్ర శేఖర్ నాయక్, లావుడియా నరేష్ నాయక్,ధరావత్ దేవేందర్ నాయక్,ధరావత్ శంకర్ నాయక్,దేవి నాయక్,నాగేష్ నాయక్,దయాకర్ నాయక్,వంశీ నాయక్,ధరావత్ నరేష్ నాయక్,లావుడియా విక్రమ్ నాయక్,లింగ నాయక్,ఉదయ్ సింగ్ నాయక్,శ్రీనివాస్ నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

# బీసీల ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చేయండి

## - బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 11,తరంగాలు బీసీలకు విద్య, ఉద్యగ, స్థానిక సంస్థ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నేల 13న, హన్మకొండ ఏకాశిలా పార్క్ ముందు ఒక్క రోజు బీసీల ధర్మ పోరాట దీక్ష వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టునున్నట్లు బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్ష కు బీసీ సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్తులు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ మహిళలు, బీసీ యువత, బీసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గోని బీసీ ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**- మహబూబాబాద్ పట్టణ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**



మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 11, తరంగాలు : మహబూబాబాద్ పట్టణంలో, బంధం రోడ్డు పక్కనగల 3 ఎలక్ట్రికల్ వైండింగ్ షాపులు మరియు టీ షాపులో రాత్రి దొంగలు పడి షాపులో ఉన్నటువంటి కాపర్ వైర్ ను మరియు కొన్ని విలువైన ఎలక్ట్రికల్ సామాలను దొంగలించి పారిపోతుండగా నైట్ పెట్రోలింగ్ చేస్తున్న టౌన్ క్రైమ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు అనుమానం వచ్చి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు, దొంగతనానికి పాల్పడిన సుందరి మురళి,తండ్రి వెంకన్న అప్పారాజుపల్లి, బట్టు శంకర్, తండ్రి దర్గయ్య ఆర్ ఓ.పత్తిపాక మహబూబాబాద్ అను ఇద్దరు నిందితులనుండి సొత్తు రికవరి చేసి మంగళవారం కోర్టులో హాజరుపరచి రిమాండ్ కు తరలించినట్లు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

# అత్యాచారం కేసులో నిందితుని అరెస్ట్

**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**



మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 11, తరంగాలు: మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలోని ఒక ప్రాంతానికి చెందిన మైనర్ బాలికని అత్యాచారం చేసిన దైద నాగరాజు అలియాస్ రాజు, తండ్రి ఉప్పలయ్య, ఆర్వో కొత్తూరు(సి), కురవి అనే వ్యక్తిపై అత్యాచారం మరియు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్ కి తరలించినారని మహబూబాబాద్ పట్టణ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ

జూబ్లీహిల్స్, నవంబర్ 11, తరంగాలు : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎర్రగడ్డ డివిజనలోని హైమావతి నగర్, శాస్త్రి నగర్ లో గల కమ్యూనిటీ హాల్ లో పోలింగ్ బూత్ నంబర్ 317, 318, 319, 371, 372, 373 పోలింగ్ స్టేషన్ లో ఓటర్ల సరళిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పరిశీలించారు.




# తరుణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎక్స్పోజర్ విజిట్

సంగెం నవంబర్ 11 తరంగాలు : తరుణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థినులకు ఎక్స్పోజర్ విజిట్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గవర్నమెంట్ కార్యాలయాలైన పోలీస్ స్టేషన్, బ్యాంకు,ఎమ్మార్వో ఆఫీస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ అమ్మాయిల యొక్క హక్కులను, జెండర్ ఈక్వాలిటీ, సమాజంలో అమ్మాయిల పాత్ర గురించి వివరించారు. పోలీస్ శాఖ ఎలా పనిచేస్తుందో,100 కి కాల్ చేస్తే వాళ్లు ఎలా స్పందిస్తారో,పోలీస్ స్టేషన్ కు వెళ్లిన తర్వాత కంప్లైంట్ ఎలా రాయాలో, వివిధ కేస్ ల గురించి ఎలా పిటిషన్ ఇవ్వాలో, పిల్లల వివిధ



సందేహాలను వివరించారు. సైబర్ క్రైమ్, అమ్మాయిలకు ఉన్నటువంటి భరోసా సెంటర్లు, సఖి సెంటర్లు గురించి వివరించారు. అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందుండి సమాజంలో ఆర్థికంగా ఎదిగి దేశ భవిష్యత్తుకు తోడ్పడాలని చెప్పారు. అమ్మాయిలు చాలా ధైర్యంగా ఉండి ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎటువంటి విధులు నిర్వర్తిస్తారో వాటిని గురించి పిల్లలు తెలుసుకున్నారు. ఎమ్మార్వో ఆఫీస్ లో ఎటువంటి సర్టిఫికెట్లు మంజూరు చేయబడతాయొ తాసిల్దార్ రాజకుమార్ వివరించారు. అనంతరం విద్యార్థినిలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మాయిల లో వచ్చేటువంటి రక్తహీనత ఆరోగ్య సమస్యలు రాకుండా ఎటువంటి పోషకాహారం తీసుకోవాలి ఆసుపత్రిలో ఎటువంటి చికిత్సలు అందిస్తారో క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ రణధీర్, కోఆర్డినేటర్ లు భవాని, అంజలి, మంజుల,ట్యూటర్లు వనజ, స్వప్న రాజేందర్, కౌన్సిలర్ చేత్రిని, వాలంటీర్లు మౌనిక, ప్రవళిక ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార పార్టీ దుర్వినియోగానికి పాల్పడింది

## - రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

జూబ్లీహిల్స్, నవంబర్ 11,తరంగాలు : జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని,ఆ పార్టీకి చెందిన గుండాలు, రౌడీలు పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటి నుంచే దౌర్జన్యాలకు దిగారని,అరాచకం సృష్టించారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎన్నికల కమిషన్ పూర్తిగా వైఫల్యం చెందిందని,అధికార కాంగ్రెస్ దొంగ ఓట్లు వేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నదని పలుమార్లు ఫిర్యాదు చేసినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.ఢిల్లీలో బీఆర్ఎస్ ఎంపీలు ఎన్నికల సంఘాన్ని, హైదరాబాద్ లో సిఇవో సుదర్శన్ రెడ్డిని కేటీఆర్, హరీష్ రావు తదితరులు పలుమార్లు కలిసి 20కి పైగా ఆధారాలతో సహా ఫిర్యాదులు చేసినా కనీస స్పందన కానరాలేదని ఎంపీ రవిచంద్ర తెలిపారు.యూసఫ్ గూడలోని ఫంక్షన్ హాళ్లల్లో దొంగ ఓటర్లు మోహరించి ఉన్నారనే సమాచారంతో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత,తాను, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తదితర నాయకులు అక్కడకు వెళితే రౌడీ మూకలు దౌర్జన్యానాకి దిగారన్నారు.అధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు, రౌడీలు పోలింగ్ స్టేషన్ల వద్దనే అరాచకాలకు దిగితే పోలీసులు వారిని అడ్డుకోకుండా వత్తాసు పలికారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పోలింగ్ స్టేషన్ పక్కనే కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయం ఉండడం చట్ట విరుద్ధమని ఎన్నికల సంఘానికి వివరించినా కూడా ఎటువంటి చర్య తీసుకోకపోవడం తీవ్ర విచారకరమన్నారు.కాంగ్రెస్ గుండాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా,దాడులకు దిగుతున్నా కూడా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు సంయమనం పాటించడం జరిగిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రాష్ట్రంలో ఈరోజు ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని, ఎన్నికలను సజావుగా జరిపించడంలో ఎన్నికల సంఘం ఫెయిల్ అయ్యిందన్నారు.అధికార పార్టీకి కొమ్ము కాసిన పోలీసుల వైఖరి గురించి డీజీపీ శివధర్ రెడ్డికి, ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో వైఫల్యం చెందిన సిఈవో సుదర్శన్ రెడ్డిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి, చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.





# ఐనవోలు పోలీసుల పనితీరు అభినందనీయం

**ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్,పోలీస్ సిబ్బందిని సన్మానించిన సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత దొనికేనా పద్మ**

వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 11, తరంగాలు : శాంతిభద్రతల పరిరక్షణలో ఐనవోలు పోలీసుల అవిరామ కృషి, అంకితభావం,నిబద్ధత అభినందనీయం అని సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత, తెలంగాణ మహిళా మండల ప్రెసిడెంట్ దొనికేనా పద్మ అన్నారు. హన్మకొండ జిల్లా ఐనవోలు పోలీస్ స్టేషన్ ను తెలంగాణ మహిళా మండలి బృందం తో కలిసి పద్మ సందర్శించి, ఎస్సై శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ తో పాటు సిబ్బందికి శాలువాలు కప్పి ప్రెసిడెంట్ దొనికేనా పద్మ,వైస్ ప్రెసిడెంట్ యాదుల్ హుస్సేన్ ఖురేషి, సెక్రటరీ ఫాతిమా బేగం, జాయింట్ సెక్రటరీ మహ్మద్ ఘనంగా సన్మానం చేసి అభినందించారు.అనంతరం పద్మను ఎస్సై,పోలీస్ సిబ్బంది సన్మానించారు.ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, స్నేహ పూర్వక విధానాలతో పాటు అనేక కేసులను ఛేదించడంలో అత్యంత ఉద్యమ ప్రతిభను కనబరిచినందుకు దేశంవ్యాప్తంగా 26 రాష్ట్రాలలో 78 పోలీసు స్టేషన్లను ఎంపిక చేయగా తెలంగాణలో రాష్ట్రం నుంచి ఎంపికైన మూడు పోలీస్ స్టేషన్లలో ఐనవోలు పోలీస్ స్టేషన్ ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా మండలి బృందం, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.









# వేములవాడ రాజన్న ఆలయం మూసివేత..

మొదటిపేజీ తరువాయి.. షాక్ ఇచ్చారు. ఆలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా ఈ తెల్లవారుజామున ప్రధాన ద్వారాన్ని ఇనుప రేకులతో పూర్తిగా మూసివేశారు. ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో గత నెల రోజులుగా గుడి పరిసరాల్లో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే దక్షిణ, ఉత్తర ప్రాకారాలు, నైవేద్య శాల, ఈవో కార్యాలయాన్ని తొలగించారు. ఈ క్రమంలోనే తాజాగా ప్రధాన ద్వారాన్ని కూడా మూసివేశారు. ప్రస్తుతం కేవలం అర్చకులు మాత్రమే ఆలయంలోకి వెళ్లి స్వామివారికి చతుష్కాల పూజలు నిర్వహిస్తున్నారు. అయితే, కార్తీక మాసం వంటి పవిత్రమైన సమయంలో ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆలయాన్ని మూసివేయడంపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలాదిగా తరలివచ్చిన వారు, స్వామివారిని దర్శించుకోలేక తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు. చాలామంది భక్తులు ఆలయం ముందు ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్లపై కనిపిస్తున్న రాజన్నను చూసి, అక్కడి నుంచే మొక్కుకుని వెళ్లిపోతున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులు లేక వెలవెలబోతోంది. ప్రస్తుతం రాజన్న ఆలయానికి బదులుగా సమీపంలోని భీమేశ్వరాలయంలోనే దర్శన ఏర్పాట్లు చేశారు. కోడె మొక్కులు, ఇతర ఆర్జిత సేవలను కూడా అక్కడే నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



# సీఐటీయూ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

## వేల్పుల కుమారస్వామి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు

తరంగాలు, పెద్దపల్లి, నవంబర్ 11 : సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ట్రాన్స్ పోర్ట్ కార్మికులు,మిన్సిపల్ కాంట్రాక్టు కార్మికుల అడ్డాలపై కరపత్రాలు విడుదల చేస్తూ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ సీఐటీయూ జిల్లా 4వ మహాసభలు ఈనెల 15,16 తేదీల్లో పెద్దపల్లి ఎం.బి.గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సీఐటీయూ అనుబంధ యూనియన్ల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, భూపాల్ లు హాజరవుతున్నారు. ఈ మహాసభల్లో గడిచిన మూడు సంవత్సరాల ఉద్యమాలు, పోరాటాలు, సాధించిన విజయాలు సమీక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ సమరశీల పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో



ఉపేందర్, రవీందర్, రాజు, రవి, ఒదెలు, స్వప్న, సంధ్య, దీక్ష కుమారి, శాంతి, ప్రసాద్, వసంత, మదు, రాజేందర్, కోమల, కుమార్, సుధాకర్, ఐలక్క, చెంద్రయ్య, శేకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పాక్స్ చైర్మెన్





తరంగాలు, జగిత్యాల, నవంబర్ 11 : మండల కేంద్రంలోని మోర పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పాక్స్ చైర్మెన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి ఈ సందర్భంగా పాక్స్ చైర్మెన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తూకం వేగవంతం చేయాలని కేంద్ర నిర్వాహకులకు తెలియజేయడం జరిగింది. కొనుగోలు జరిగిన రైతుల యొక్క వివరాలు ట్యాబు నందు వెంటనే వారి యొక్క వివరాలు నమోదు చేయాలనీ తెలుపడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ సిబ్బంది అజయ్ , కేంద్ర నిర్వాహకులు రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ..

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137 జయంతి కార్యక్రమం నిర్వహించారు.

తరంగాలు, జోగులాంబ గద్వాల్ జిల్లా, ( ఇటిక్యాల ), నవంబర్ 11 : కేంద్రం మొదటి విద్యా శాఖ మంత్రిగా 1947 నుండి 1958 వరకు నియామకం ఐ , మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పనిచేశారు. మాజీ కేంద్రమంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి వేడుకల కార్యక్రమాన్ని, మంగళవారం ఉదయం జోగులాంబ గద్వాల్ జిల్లా, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గద్వాల్ తాలూకా ఎం ఎల్ ఏ బండ్ల క్రి ష్ణ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ కేంద్రమంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11వ తేదీన , సౌదీ అరేబియా దేశం మక్కాలో జన్మించారు. కొన్ని సంవత్సరాలకు భారతదేశానికి తిరిగి వచ్చారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత మొదటి ప్రధానమంత్రి గా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పనిచేసినప్పుడు, కేంద్రం మంత్రివర్గంలో 1947 ఫిబ్రవరి 21 నుండి, 1958 ఫిబ్రవరి 12 వ తేదీ వరకు, కేంద్ర ప్రభుత్వంలో మొదటి విద్యాశాఖ మంత్రి గా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పనిచేశారు. కేంద్ర మంత్రిగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ దాదాపుగా 11 సంవత్సరాల వరకు పనిచేశారు. 1940 నుండి 1946 వరకు ఏఐసీసీ పార్టీకి అధ్యక్షుడిగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పని చేశారు. స్వతంత్ర సమరయోధుడుగా కొన్ని సంవత్సరాలపాటు పనిచేశారు. గతంలో కేంద్ర విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ , ఫిబ్రవరి 22 వ తేదీన 1958 లో మ-రణించారు. మాజీ కేంద్ర విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం 137 వ జయంతి వేడుకల కార్యక్రమం. 20 25 నవంబర్ 11వ తేదీ జరుపుకోవడం జరిగింది. జోగులాంబ గద్వాల్ జిల్లా ,జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన , మాజీ కేంద్రం మంత్రి మౌలానా అబ్దుల్ కలాం137 వ జయంతి



వేడుకల కార్యక్రమం జిల్లా కలెక్టర్ బి ఎన్ సంతోష్ నిర్వహించారు. కార్యక్రమానికి గద్వాల్ తాలూకా ఎం ఎల్ ఏ బండ్ల క్రి ష్ణమోహన్ రెడ్డి హాజ-రయ్యారు. మాజీ కేంద్రమంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్, గద్వాల్ తాలూకా ఎంఎల్ఏ బండ్ల క్రి ష్ణమోహన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్



వి లక్ష్మీనారాయణ, జిల్లా జడ్పీ సీఈవో గా. మరియు రెండు డిపార్ట్ మెంట్లకు, డి ఆర్ డి ఏ గా, డిప్యూటీ కలెక్టర్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న నర్సింగరావు, మైనార్టీ సంక్షేమ అధికారి, వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు, మైనార్టీ సంఘముల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి కవి డాక్టర్ శ్రీ అందేశ్రీ కి ఘన నివాళులు అర్పించిన గొల్లపల్లి వాసులు



తరంగాలు, నవంబర్11 గొల్లపల్లి (ధర్మపురి ఆర్ సి) : జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో మంగళవారం గొల్లపెల్లి అందెశ్రీ అభిమానులు శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో ప్రకృతి కవి డాక్టర్ శ్రీ అంద శ్రీ ఘన నివాళులర్పించారు వారి అభిమానా సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గీత రచయిత ప్రసిద్ధ కవి వాగ్గేయకారుడు డాక్టర్ అందెశ్రీ మరణం తెలుగు సాహిత్య ప్రపంచాన్ని శోకసంద్రంలో ముంచింది ఆయన అకస్మిక మరణం పట్ల అయన లోటు ఎవరు తీర్చాలేరు అన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అందే శ్రీ అభిమానులు శ్రేయోభిలాషులు కచ్చు కొమురయ్య కొంద్ర తిరుపతి అధ్యాపకులు నరసాపురం రవీందర్ చెవులమాద్ది మల్లేష్ ఆవుల సత్యం జేరిపోతుల కొమరయ్య చౌటపెల్లి తిరుపతి అంకం భూమయ్య కలకోట సత్యం నక్క విజయ్ చెవులమద్ది శ్రీనివాస్ మారం రాజశేఖర్ చెవులమద్ది గంగాధర్ బోనగిరి మల్లారెడ్డి పొన్నగంటిరాజా రత్నం చెవులమద్ధి సంతోష్ జనప వెంకటేష్ పర్ల పెల్లి నరేందర్ బోండ్ల నాగరాజ్ రేకుల జలంధర్ గంగాధర మధుసూదన్ ఎనగందుల శేఖర్ ఈడగోటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా

### - ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

తరంగాలు, మద్నూర్ నవంబర్ 11 కామారెడ్డి జిల్లా : జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బిచ్కుంద సెంట్రల్ లైటింగ్ పనుల పురోగతిపై మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం రోజున అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ. బిచ్కుంద సెంట్రల్ లైటింగ్ పనులు ఖచ్చితంగా పూర్తి చేస్తామని తేల్చి చెప్పారు. నియోజకవర్గంలోని మొట్ట మొదటి మున్సిపాలిటీ అయిన బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అయితే సెంట్రల్ లైటింగ్ పనుల జాప్యానికి గల కారణాలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. ఎలక్షన్స్ ముందు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కేవలం తన రాజకీయ లబ్ది కోసం కాంట్రాక్టు అవ్వకుండానే ఆగ మేఘాల మీద సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేసాడని చెప్పారు. బిచ్కుంద ప్రజలను మభ్యపెడుతూ రాజకీయ పబ్బం గడుపుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పనులు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ ను తొలగించి కొత్త కాంట్రాక్టర్ కు పనులు అప్పగించడం జరిగిందని చెప్పారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి ఏడు ఎనిమిది నెలల సమయం పట్టిందని తెలిపారు. సెంట్రల్ లైటింగ్ పనులు అన్ని శాఖల సమన్వయంతో చేయాల్సి ఉంటుందని అన్నారు. అదే సమయంలో జన జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సి ఉంటుంది కాబట్టి పనులలో కొంత ఆలస్యం జరుగుతుందని వివరించారు. బిచ్కుంద ప్రజలు సహకరిస్తే వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని చెప్పారు. బిచ్కుంద మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చిత్త శుద్ధితో పని చేస్తున్నామని. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు 15 కోట్లు మంజూరు అయ్యాయని, భవిష్యత్ లో మరిన్ని నిధులు తీసుకొస్తామని చెప్పారు. శాశ్వత త్రాగునీటి వ్యవస్థ ఏర్పాటు



చేయడానికి నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, అదేవిధంగా టౌన్ ప్లానింగ్ కు సంబంధించి కూడా టెండర్స్ ప్రక్రియ పూర్తి అయినట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. రాజకీయ నిరుద్యోగులు, అవకాశవాదులు చేస్తున్న విమర్శలు పట్టించుకోవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచాన్ని మార్చగల శక్తి ఒక విద్యకే ఉంటుంది

❖ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అమర గాని రాజ్ కుమార్



తరంగాలు (చొప్పదండి) (నవంబర్ 11) : విద్య మనకు విలువల్ని వినయాన్ని విజయాన్ని ఇస్తుంది. అందుకే ఒక్క విద్య మనతో ఉంటే సర్వం ప్రపంచం అంత ఉన్నట్టే అని బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అమర్గాని రాజ్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యా శాఖా మంత్రి గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మనం ప్రతి నవంబర్ 11వ తేదీన విద్యా దినోత్సవం జరుపుకుంటున్నాం. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అంటారు. ప్రతి దేశం యొక్క పునాది దాని విద్యార్థుల నైతిక పురోగతిపై ఆధారపడి ఉంటుంది అని, విద్య అంటే కేవలం పుస్తకాలు చదవడం మార్కులు సంపాదించడం మాత్రమే కాదు. ఇది ఒక సంపూర్ణమైన ప్రయాణం %-% మనిషిని జ్ఞానవంతుడిగా నైతిక విలువలు గల పౌరుడిగా సమస్యలను పరిష్కరించగలిగే శక్తిగా మార్చే ప్రక్రియ. విద్య మన జీవితానికి వెలుగునిచ్చే దీపం వంటిది. ఇది అజ్ఞానం అనే చీకటిని పారద్రోలి, ఆలోచనలకు స్పష్టతనిస్తుంది అని అన్నారు.

# పాలెం-ధర్మారం పెద్దవాగు రహదారిపై ప్రమాద భయం

## - రక్షణ గోడ, సూచిక బోర్డుల ఏర్పాటును కోరుతున్నా ప్రజలు

తరంగాలు, మోర్తాడ్, నవంబర్ 11 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం పాలెం గ్రామం నుండి ధర్మారం గ్రామానికి వెళ్లే పెద్దవాగు రహదారిపై ప్రతి రోజు వందలాదిగా వాహనాలు, ప్రయాణికులు సంచరిస్తున్నారు. అయితే ఈ రోడ్డుకు ఆనుకుని ఉన్న పెద్దవాగు వద్ద రహదారి మూలమలుపుగా ఉండటంతో ప్రమాద అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వాహనదారులు క్షణం గమనించకపోతే వాగులో పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఆ ప్రాంతంలో రక్షణ గోడలు లేకపోవడంతో రాత్రి వేళల్లో మరింత చిమ్మ చికటి ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతోందని



వారు తెలిపారు. ప్రజల అభిప్రాయం ప్రకారం అధికారులు తక్షణమే స్పందించి రహదారి ఇరుప్రక్కల కనీస రక్షణ గోడను నిర్మించాలని, ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగాక చర్యలు చేపట్టకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రయాణికుల ప్రాణ భద్రత కోసం ఇది అత్యవసరం అని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ప్రజల ఈ విజ్ఞప్తి పట్ల సంబంధిత శాఖలు స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటే అనేక ప్రయాణికుల ప్రాణా రక్షణ కల్పించినవారు అవుతారని ప్రజాలు తమ అవేధన వ్యక్తం చెస్తున్నారు.

# దోపిడి పీడన లేని వ్యవస్థ కోసం పోరాటమే అమరులకు నిజమైన నివాళి

## - న్యూ డెమోక్రసీ జిల్లా నేతలు ఆకుల పాపయ్య, దాసు





తరంగాలు ఆర్మూర్, నవంబర్11 : భూమికోసం, భుక్తి కోసం, భారతదేశ దేశ విముక్తి కోసం అసమాన త్యాగాలు చేసి, అమర వీరుల స్ఫూర్తితో పోరాడటమే అమరవీరులకు నిజమైన నివాళి అని నిజామాబాద్ జిల్లా న్యూ డెమోక్రసీ కార్యదర్శి ఆకుల పాపయ్య, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దాసు అన్నారు. సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆర్మూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి దాసు అధ్యక్షతన 11 నవంబర్ 2025న ఆర్మూర్లో ఉర్దూ షాది ఖానా లో అమరవీరుల స్మారక సభను నిర్వహించారు. ఈ సభలో ఆకుల పాపయ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దోపిడి, పీడనకు వ్యతిరేకంగా పోరాడి, ఒక మనిషి మరొక మనిషిని దోపిడీ చేయని సమసమాజం కోసం తమ జీవితాలను ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల జీవితాలు మనకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. మానవ సమాజంలో ఘర్షణ లేకుండా మార్పు లేదని, ఇది ప్రకృతి ధర్మమని, సామాజిక సూత్రం అని ఆయన తెలిపారు. దోపిడి పాలకవర్గాలు శ్రమ దోపిడీకి అనేక ముద్దు పేర్లు తగిలించి, మోసం చేస్తున్నాయని వారు అన్నారు. మోడీ సర్కార్ గత పది సంవత్సరాల కాలంలో ప్రజల సొమ్మును, బ్యాంకు ఎగవేత దారులకు కార్పొరేట్ అధిపతిలకు 13 లక్షల కోట్లు రాయితీ ఇచ్చి, ప్రజల్ని లూటి చేసిందని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బహిరంగంగా అమ్మివేస్తూ, ఉపాధిని కొల్లగొడుతూ, జీవన ప్రమాణాలను దెబ్బతీస్తూ మతం ముసుగులో మనల్ని మోసం చేస్తుందని ఆయన తెలిపారు. సుసంపన్నమైన, ధనవంతమైన దేశంలో 140 కోట్ల జనాభాలో దాదాపు సగానికి పైగా పేదరికముతో, నిరుద్యోగంతో బాధపడుతూ ఉంటే, భారతదేశం వెలిగిపోతుందని తప్పుడు ప్రచారంతో ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. రైతన్నల ఆదాయం డబుల్ చేస్తానని, ప్రతి ఏటా రెండు కోట్ల కొలువులు ఇస్తామని, ఉపాధి భద్రత కాపాడుతామని హామీలు ఇచ్చి, బేటి బచావో బేటి పడావో నినాదం ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా దేశద్రోహులకు మద్దతు పలకడం విచారకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ.. సామ్రాజ్యవాద వ్యతిరేకతే నిజమైన జాతీయతని భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ , సిపి రెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్, అమరత్వ స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నిర్బంధించి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని ఆయన అన్నారు. స్వాతంత్ర దేశంలో వాక్స్వాతంత్ర్యం అందని ద్రాక్షగా మారిందని ఆయన తెలిపారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కూడు, గూడు ,విద్య వైద్యం రంగాలకు నిధులు అధికంగా కేటాయించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడి పాలకుల కుట్రలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. సమ సమాజం కోసం పోరాటమే అమరవీరుల స్వప్నాన్ని సాధించడం అవుతుందననీ ఆయన అన్నారు. ఏఐకెఎంఎస్ నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ.. అన్నదాత రైతన్నను ఆకలితో, అప్పులతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొచ్చిందని ఆయన అన్నారు. వ్యవసాయ రంగాన్ని కాపాడాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఎన్నికల వాగ్దానం ప్రకారం రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటమే అమరులకు నివాళి అని ఆయన అన్నారు. న్యూ డెమోక్రసీ ఆర్మూర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి సూర్య శివాజీ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్లు తెచ్చి కార్మికుల ఉపాధి దెబ్బతీస్తూ, కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. దేశంలో 50 కోట్ల మంది కార్మికులు ఉంటే కేవలం ఎవడు కోట్ల మందికి సామాజిక చట్టాలుఅమలవుతున్నాయని ఆయన అన్నారు. నందిపేట్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి అబ్దుల్, భీంగల్ సబ్ డివిజన్ నాయకులు మార్క్స్,అరుణోదయ జిల్లా అధ్యక్షులు సూరిబాబు, పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, మాట్లాడినారు.పివో డబ్ల్యూ డివిజన్ నాయకులు చిట్టక్క, ఏఐకెఎంఎస్ నాయకులు దేవన్న, నిమ్మల భూమేష్, ఆర్ బాబురావు, వెల్మల్ అనంతయ్య, ఐఎఫ్టియు నాయకులు మగ్గదుంపటేల్ , నరేందర్, రఫిక్, అంక్సాపూర్ నరసయ్య,కళాకారులు నారాయణ, నర్సారెడ్డి, పి డి ఎస్ యు ఆర్మూర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రిన్స్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు హుస్సేన్ ,రాహుల్, రాజేష్, పి వై ఎల్ డివిజన్ నాయకులు యస్ వెంకటేష్, సాగర్, సమీర్, పి ఓ డబ్ల్యుల్యు నాయకులు ఎం లక్ష్మి, గంగక్క, మమ్మది తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందుగా అమరవీరులకు నివాళి తెలుపుతూ మౌనం పాటించి జోహార్లు అర్పిస్తూ కళాకారులు పాటను వినిపించారు.

# మహిళను హత్య చేసి మెడలో బంగారు గొలుసు దొంగలించినా వ్యక్తి అరెస్ట్

## - జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు..

తరంగాలు, జోగులాంబ గద్వాల్ జిల్లా, ( ఇటిక్యాల ), నవంబర్ 10 : నవంబర్ 2 వ తేదీన జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో షే రెల్లి వీధిలో, మల్లికార్జున్ గౌడ్ భార్య లక్ష్మి బలిజ కులం నివాసం ఉంటున్నారు. మల్లికార్జున్ గౌడ్ గద్వాల్ గంజి మార్కెట్ లో కమిషన్ మర్చంట్ వ్యాపారం చేస్తూ ఉంటారు. నవంబర్ 2 వ తేదీన ఉదయం మల్లికార్జున్ గౌడ్ ఇంట్లో లేని సమయంలో, భార్య లక్ష్మి ఒక్కరు ఇంట్లో ఉండిన సమయంలో, ధరూర్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన .కళ్ళ రామ్ రెడ్డి 27, తండ్రి కల్ల శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి , మల్లికార్జున్ గౌడ్ భార్య లక్ష్మి మెడలో ఉండిన బంగారు గొలుసు దొంగలించి. లక్ష్మి ని ఇంట్లోనే హత్య చేసి పరారీలో ఉండిన కళ్ళ రామ్ రెడ్డి ని తొమ్మిది రోజుల లోపే గద్వాల్ పోలీస్ లు అరెస్టు చేశారు. గద్వాల్ లోన షే రేలే వీధికి చెందిన మల్లికార్జున్ గౌడ్ భార్య లక్ష్మి అనే మహిళను హత్య చేసి మెడలో బంగారు గొలుసును దొంగలించకపోయిన వ్యక్తిని అరెస్టు చేసిన వివరాలు మంగళవారం జిల్లా ఎస్ పి కార్యాలయంలో ,జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలిపారు. కళ్ళ రామ్ రెడ్డి అనే వ్యక్తి గతంలో నుండి ఆన్ లైన్ లో గేమ్ లను ఆడుతూ ఉండేవాడని డబ్బులు పోగొట్టుకున్నాడని జిల్లా ఎస్ పి తెలిపారు. మల్లికార్జున్ గౌడ్ భార్య లక్ష్మి గతంలో నుండి ఫైనాన్స్ డబ్బులు ఇస్తూ ఉండేదని. ఫైనాన్స్ డబ్బులను చెల్లించకపోవడంతో నవంబర్ 2వ తేదీన మల్లికార్జున గౌడ్ లేని సమయంలో, కాళ్ల రామ్ రెడ్డి అనే వ్యక్తి షేర్ ల్లిలోని వీరి ఇంట్లోకి ప్రవేశించి లక్ష్మిని హత్య చేసి లక్ష్మి మెడలో ఉన్న బంగారు గొలుసును దొంగలించాడని, ఎస్ పి టి శ్రీనివాసరావు వివరాలను తెలిపారు. లక్ష్మి నీ హత్య చేసి మెడలో బంగారం గొలుసుని తీసుకుని హైదరాబాదులో దాదాపుగా నాలుగు లక్షల రూపాయలకు అమ్మడం జరిగిందన్నారు. లక్ష్మిని హత్య చేసిన కళ్ళ రామ్ రెడ్డి నుండి, 2 లక్షల 33 వేల,500 రూపాయలు నగదు, ఒక స్కూటీ నెంబర్ టీఎస్ 33 సి 58 38 .ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు తెలిపారు. సీసీ కెమెరాల ఆధారంగా కల్ల రామ్ రెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసి విచారించడం జరిగిందని జిల్లా ఎస్ పి తెలిపారు. నవంబర్ 2 వ తేదీన హత్యకు గురైన లక్ష్మి. భర్త మల్లికార్జున్ గౌడ్ ఫిర్యాదు మేరకు గద్వాల్ టౌన్ ఎస్ ఐ కళ్యాణ్ కుమార్ కేసు నమోదు చేసుకున్నారు. లక్ష్మి అనే మహిళ హత్యకు గురి అయిన సంఘటన స్థలాన్ని, సి ఐ టి శ్రీను, టౌన్ ఎస్ ఐ కళ్యాణ్ కుమార్, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ సందర్శించారు. జిల్లా అదనపు ఎస్ పి శంకర్, డి.ఎస్.పి మొగిలయ్య, సిఐటి శ్రీను, గద్వాల్ టౌన్ ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పడి దర్యాప్తు చేయడం జరిగిందని జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు తెలిపారు. కళ్ళ రామ్ రెడ్డి అనే వ్యక్తిని నవంబర్ 11వ తేదీన ఉదయం ఏడు గంటలకు అరెస్టు చేసి, మెజిస్ట్రేట్ ముందర హాజరుపరచగా రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు తెలిపారు . విలేకరుల సమావేశంలో ఎస్ ఐ సతీష్ రెడ్డి, మల్దకల్ ఎస్ ఐ నందికర్, ధరూర్ ఎస్ ఐ శ్రీహరి, పోలీస్ లు చంద్రయ్య, కిరణ్, రామకృష్ణ, వీరేష్ కేసు పర్యవేక్షణలో పనిచేశారని జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు తెలిపారు. లక్ష్మి అనే మహిళ హత్య కేసును చేదించిన సందర్భంగా పోలీస్ లకు కొంత నగదు డబ్బులు రివార్డును అందించి, జిల్లా ఎస్పి ఈ సందర్భంగా అభినందించారు.







# డబుల్ బెడ్ రూమ్ లను వెంటనే పంపిణీ చేయాలి..

## - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డిమాండ్






తరంగాలు, ఆర్మూర్, నవంబర్11 : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో పోచమ్మ గల్లీలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లు వెంటనే పంపిణీ చేయాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజాపంథా జిల్లా నాయకులు ఎం ముత్తన్న ఆర్మూర్ సంయుక్త మండలాల కార్యదర్శి బి కిషన్ మాట్లాడుతూ పేదల కోసం గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను వెంటనే పంపిణీ చేయాలని ఏండ్లు గడుస్తున్నా ఆర్మూర్ పట్టణంలో పోచమ్మ గల్లీలో నిర్మించిన వాటిని ప్రభుత్వం పంపిణీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే మా లక్ష్యం అంటూ పెద్ద పెద్ద మాటలు చెబుతూ చేతల్లో మాత్రం పేద ప్రజల పక్షాన లేదని అందుకు నిదర్శనమే నిర్మించి ఉన్న వాటిని కూడా పేదలకు కేటాయించకుండా నిర్లక్ష్యం చేయడం కనబడుతుందని వారు అన్నారు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ లను రాజకీయాలకు అతీతంగా పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ ఆర్మూర్ జిల్లా ఉపాధ్యక్షులు యు రాజన్న ఏరియా అధ్యక్షులు జక్కం శేఖర్ ఏరియా నాయకులు పోచన్న టి యు సి ఐ నాయకులు నిమ్మల నిఖిల్ పివైఎల్ నాయకులు రవి గీత శ్యామల నికిత తదితరులు పాల్గొనడం

# భూ బాధితులకు, ప్లాట్లు కేటాయించాలని వినతి



తరంగాలు, పటాన్చెరు, నవంబర్ 11 : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్, కేంద్రంలోని 109 సర్వే నంబర్లో ఉన్న అసైన్ భూములను గత కొద్ది నెలల క్రితం రైతులు ప్రభుత్వానికి అప్పగించారు. అప్పగించే సమయంలో అధికారులు భూ పరిహారంతో పాటు ప్రతి కుటుంబానికి 100 గజాల ప్లాట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పటికీ ఆ ప్లాట్లు ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ కలిసి రైతులు గుమ్మడిదల మండల, తహసిల్దార్ పరమేశం కి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తక్షణమే హామీ ఇచ్చిన 100 గజాల ప్లాట్లను కేటాయించి రైతుల న్యాయమైన డిమాండును నెరవేర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'రాబందు' సినిమా ట్రైలర్ విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి



ప్రీతి నిగమ్, రామ్, భాను ప్రసాద్, సురేశ్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కొత్త చిత్రం 'రాబందు'. జయశేఖర్ కల్లు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్‌ను తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విడుదల చేశారు. పులిజాల ఫిల్మ్స్ పతాకంపై పులిజాల సురేశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి ట్రైలర్‌ను ఆవిష్కరించి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ దర్శకుడు సముద్ర ఒక లిరికల్ సాంగ్‌ను విడుదల చేయగా, నటి ప్రీతి నిగమ్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ వేడుకలో సెన్సార్ బోర్డు సభ్యులు ఉపేంద్ర, రేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు జయశేఖర్ కల్లు మాట్లాడుతూ.. "సమాజంలో జరుగుతున్న కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా భారీ యాక్షన్ నేపథ్యంలో 'రాబందు' చిత్రాన్ని నిర్మించాం. మా సినిమా ట్రైలర్‌ను మంత్రి కోమటిరెడ్డి గారు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. నిర్మాత సురేశ్ గారు నాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చారు. సినిమా అద్భుతంగా వచ్చింది. నటీనటులు, సాంకేతిక నిపుణుల సహకారంతోనే ఇది సాధ్యమైంది. త్వరలో విడుదల కానున్న మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుతున్నాను" అని తెలిపారు. అనంతరం దర్శకుడు సముద్ర మాట్లాడుతూ.. "దర్శకుడు జయశేఖర్ నాకు మంచి స్నేహితుడు. ఇది ఆయనకు నాలుగో సినిమా. 'యానిమల్' సినిమా లాగే 'రాబందు' అనే టైటిల్ చాలా మాస్‌గా, వైలెంట్‌గా ఉంది. టైటిల్‌కు తగ్గట్టే సినిమా కూడా ఉంటుందని ఆశిస్తున్నా. ఈ చిత్రం నటీనటులతో పాటు నిర్మాత, దర్శకుడికి మంచి విజయాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. ఆయన వ్యాఖ్యలతో సినిమాపై ఆసక్తి పెరిగింది.

# రష్మిక కోసం గెస్ట్ గా రాబోతున్న విజయ్..?



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తాజాగా 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా, విడుదలైన నాటి నుంచి మంచి ఆదరణతో ప్రదర్శితమవుతోంది. ముఖ్యంగా మహిళా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతంగా దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం త్వరలో సక్సెస్ మీట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే ఇప్పుడు ఈ వేడుక చుట్టూ ఓ ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో జరగనున్న ఈ సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా హీరో విజయ్ దేవరకొండ హాజరుకానున్నారని గట్టిగా ప్రచారం జరుగుతోంది. ఈ వార్త బయటకు రావడంతో, విజయ్-రష్మిక అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. ఈ వేదికపైనే వీరిద్దరూ తమ పెళ్లి తేదీని అధికారికంగా ప్రకటించి, అందరికీ గుడ్ న్యూస్ చెప్పబోతున్నారంటూ ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. గత కొంతకాలంగా విజయ్, రష్మిక ప్రేమలో ఉన్నారనే వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా, వీరికి రహస్యంగా నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని కథనాలు వచ్చాయి. అయితే ఈ విషయాలపై ఇద్దరూ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. కానీ, ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన రష్మిక, తాను విజయ్‌నే పెళ్లి చేసుకుంటాననే అర్థం వచ్చేలా ఓ చిన్న హింట్ ఇచ్చారు. ఆ వ్యాఖ్యలు అప్పట్లో నిమిషాల్లో వైరల్ అయ్యాయి. ఇప్పుడు 'ది గర్ల్‌ఫ్రెండ్' సక్సెస్ మీట్‌కు విజయ్ హాజరవుతున్నారనే ప్రచారం ఈ పెళ్లి వార్తలకు మరింత బలాన్నిస్తోంది. అయితే ఇది కేవలం సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారమేనా? లేక ఇందులో నిజం ఉందా? అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చేవరకు వేచి చూడాల్సిందే.

# ఇకపై అలాంటి పాత్రలు చేయను - మీనాక్షి చౌదరి




టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతున్న యువ హీరోయిన్ మీనాక్షి చౌదరి తన కెరీర్ విషయంలో ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తులో పిల్లల తల్లిగా కనిపించే పాత్రలు చేయబోనని ఆమె తేల్చి చెప్పారు. 'హిట్ 2' చిత్రంతో భారీ విజయాన్ని అందుకుని, ఆపై 'గుంటూరు కారం'లో మహేశ్ బాబు సరసన మెరిసిన ఈ బ్యూటీ, ప్రస్తుతం ఇండస్ట్రీలో బిజీగా రాణిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మీనాక్షి, తన సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన 'లక్కీ భాస్కర్' సినిమాలో కథ నచ్చడం వల్లే తల్లి పాత్రలో కనిపించాను. అయితే భవిష్యత్తులో అలాంటి పాత్రలు వస్తే మొహమాటం లేకుండా 'నో' చెబుతాను. నటిగా ఎలాంటి పాత్ర అయినా చేయాలి, కానీ కొన్ని పరిమితులు పెట్టుకోవడం అవసరం" అని ఆమె స్పష్టం చేశారు. సీనియర్ హీరోలతో కలిసి నటించడం తనకు ఇబ్బంది కాదని, దానిని ఒక కొత్త జానర్‌గా భావిస్తానని ఆమె పేర్కొన్నారు. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మీనాక్షి, 'హిట్ 2'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అగ్ర హీరోల సరసన నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. "చిరంజీవి గారితో చేస్తున్న విశ్వంభర సినిమా నా కెరీర్‌లో ఒక స్పెషల్ చాప్టర్‌గా నిలిచిపోతుందనే నమ్మకం ఉంది" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అలాగే, వెంకటేశ్‌తో కలిసి నటిస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా షూటింగ్‌ను కూడా ఎంతో ఆస్వాదించానని తెలిపారు. తనపై వచ్చే రూమర్ల గురించి కూడా మీనాక్షి స్పందించారు. "ఏదైనా విషయం చెప్పాలంటే నేనే స్వయంగా చెబుతాను. కాబట్టి అనవసరమైన వదంతులను ఎవరూ సృష్టించాల్సిన పనిలేదు" అంటూ పుకార్లకు ఘాటుగా సమాధానమిచ్చారు.

# శరీరాకృతి ఎప్పుడూ ఒకేలా ఉండదు..

## - తమన్నా భాటియా

మహిళల శరీరాకృతి ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఐదేళ్లకు ఓసారి మార్పులు జరుగుతుంటాయని ప్రముఖ నటి తమన్నా భాటియా పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ఒకే శరీరాకృతితో కనిపించలేమని ఆమె వివరించారు. బరువు తగ్గేందుకు ఇంజెక్షన్లు వాడుతున్నారంటూ తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.



పదిహేనేళ్ల వయసు నుంచే తాను నటిస్తున్నానని తెలిపారు. అప్పుడు ఎలా ఉన్నానో ఇప్పటికీ అలాగే ఉన్నానని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అయితే, సినిమాల్లోని పాత్రల కోసం ఒక్కోసారి బరువు పెరగడం, మరోసారి తగ్గడం చేయాల్సి వస్తుందని తమన్నా వివరించారు. చిన్న వయసులోనే సినిమాల్లోకి వచ్చానని, కెమెరాతో తన ప్రయాణం సాగుతోందని చెప్పారు. ఇందులో దాచిపెట్టడానికి ఏమీలేదన్నారు.

చిరంజీవి సినిమాలో ఐటెం సాంగ్..!

ఇటీవల కాలంలో తమన్నా స్పెషల్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ఆమె నటించిన 'కావాలయ్యా', 'డా డా డాస్' వంటి పాటలు షేక్ చేశాయి. ఇప్పుడు అదే జోరుతో చిరంజీవి సినిమాలో కూడా మాస్ ఆడియన్స్‌కు అదిరిపోయే కిక్ ఇవ్వడానికి సిద్ధవ-ఎవుతున్నట్లు సమాచారం. చిరంజీవి లేటెస్ట్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'లో స్పెషల్ సాంగ్ ఉండనుందని, అందులో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా మెగాస్టార్‌తో కలిసి స్టెప్పులేయనున్నారని సమాచారం.

# ఓటీటీకి 100 కోట్ల సినిమా .. 'డ్యూడ్'




ప్రేమకథలకు యూత్ ఆడియన్స్ సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. ప్రేమకథలో ఫీల్ ఉండాలే గానీ, వాళ్లు ఆ కంటెంట్ కి కటౌట్ పెట్టేస్తారు. వందల కోట్ల వసూళ్లను ముట్టజెప్పేస్తారు. అలాంటి సినిమాల జాబితాలోనే 'డ్యూడ్' కూడా చేరిపోయింది. ప్రదీప్ రంగనాథన్ .. మమిత బైజు జంటగా నటించిన ఈ సినిమా, అక్టోబర్ 17వ తేదీన థియేటర్లకు వచ్చింది. 35 కోట్లతో నిర్మించిన ఈ సినిమా, చాలా తేలికగా 100 కోట్లను వసూలు చేసి పెట్టింది. కీర్తీశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను, కొత్త కోణంలో ఆవిష్కరించారు. కథలోని కొత్త పాయింట్ యూత్ కి ఎక్కేసింది. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి రావడానికి సిద్ధమవుతోంది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను 'నెట్ ఫ్లిక్స్'వారు దక్కించుకున్నారు. ఈ సినిమాను ఈ నెల 14వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన చేస్తూ పోస్టర్ ను కూడా వదిలారు. హీరో తన మేనమామ కూతురును ప్రేమిస్తాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆమె మనసులో మరొకరు ఉన్నారని తెలుసుకుంటాడు. వేరే కులానికి చెందిన వ్యక్తితో పెళ్లికి తన మేనమామ ఒప్పుకోడనే విషయం అతనికి తెలుసు. అప్పుడు అతను ఏం చేస్తాడు? ఫలితంగా ఎదురయ్యే పరిణామాలు ఎలా ఉంటాయి? అనేది కథ. ఐదు భాషల్లో ఓటీటీకి వస్తున్న ఈ సినిమాకి, ఈ వైపు నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందనేది చూడాలి.

# చాలా కాలం తర్వాత అసలైన రామ్ చరణ్‌ను చూశా

## - రామ్ గోపాల్ వర్మ ప్రశంసలు





సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందిస్తూ తరచూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఆయన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌పైనా, యువ దర్శకుడు బుచ్చిబాబుపైనా ప్రశంసల వర్షం కురిపించారు. రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'పెద్ది' చిత్రం నుంచి విడుదలైన 'చికిరి చికిరి' పాట సృష్టించిన సంచలనంపై వర్మ స్పందించారు. ఈ పాటలో చరణ్ నటనను, అతన్ని చూపించిన విధానాన్ని మెచ్చుకుంటూ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. "సినిమాలోని ప్రతి కళారూపం, ప్రతి విభాగం అసలు ఉద్దేశ్యం హీరోను మెరుగుపరచడమే. చాలా కాలం తర్వాత రామ్ చరణ్‌ను తన అసలైన, సహజమైన, అద్భుతమైన రూపంలో చూశాను. 'చికిరి చికిరి' పాటలో చరణ్ ప్రదర్శించిన నటన, ఆవేశం, ఎనర్జీ నేను ఈ మధ్య కాలంలో చూసిన అత్యుత్తమ ప్రదర్శన" అని రామ్ గోపాల్ వర్మ కొనియాడారు. అంతేకాకుండా, దర్శకుడు బుచ్చిబాబును ఉద్దేశించి వర్మ ప్రత్యేకంగా ప్రశంసించారు. "ఒక స్టార్ తన చుట్టూ అతి తళుకుబెళుకుల మధ్య కాదు, సహజత్వంతో ఉన్నప్పుడే అత్యంత ప్రకాశవంతంగా కనిపిస్తాడు. నువ్వు ఆ విషయాన్ని అద్భుతంగా అర్థం చేసుకున్నావు. భారీ సెట్స్, వందల మంది డ్యాన్సర్లు లేకుండా, అసలు దృష్టి మొత్తం హీరోపైనే నిలిపావు" అంటూ బుచ్చిబాబు దర్శకత్వ ప్రతిభను మెచ్చుకున్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో విడుదలైన 'చికిరి చికిరి' పాట దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విడుదలైన కొన్ని గంటల్లోనే లక్షల వ్యూస్‌తో ట్రెండింగ్‌లోకి చేరి రామ్ చరణ్ పాన్-ఇండియా క్రేజ్‌ను మరింత పెంచింది. ఈ నేపథ్యంలో రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**